रजिस्ट्री सं डी—२२१
Registered No. D-221
రిజిస్ట్రీ నంబరు డి--221

मूल्य रु 5.00 पैसे
[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं १. | नई दिल्ली | बुधवार | ९ अप्रैल, २०१४/११ | चैत्र | खंण्ड २३ |
| **No.1** | **New Delhi** | **Wednesday** | **9 April, 2014/11** | **Chaitra** | **Vol. 23** |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | బుధవారము | 9 ఏప్రిల్, 2014/11 | చైత్ర | సంపుటము 23 |

MINISTRY OF LAW AND JUSTICE
(LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 22nd March, 2014/Phalguna, 1935 Vijaya.

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Land Ports Authority of India Act, 2010 (Act No.31 of 2010), (2) The Clinical Establishments (Registration and Regulation) Act, 2010 (Act No.23 of 2010), (3) The National Green Tribunal Act, 2010 (Act No. 19 of 2010) (4) The Prevention and Control of Infectious and Contagious Diseases in Animals Act, 2009 (Act No.27 of 2009) and (5) The Collection of Statistics Act, 2008 (Act No. 7 of 2009) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Text thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Text (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా,

(1) భారత భూమార్గ ప్రాధికార సంస్థ చట్టము, 2010 (2010లోని 31వ చట్టము), (2) చికిత్సాపరమైన సంస్థల (రిజిస్ట్రీకరణ మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2010 (2010లోని 23వ చట్టము), (3) జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 (2010లోని 19వ చట్టము) (4) జంతువులలో సాంక్రామిక మరియు అంటువ్యాధుల నివారణ మరియు నియంత్రణ చట్టము, 2009 (2009లోని 27వ చట్టము) మరియు (5) గణాంకముల సేకరణ చట్టము, 2008 (2009లోని 7వ చట్టము) యొక్క తెలుగు అనువాదమును రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదమును ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఎ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# చికిత్సాపరమైన సంస్థల (రిజిస్ట్రీకరణ మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2010.

(2010లోని 23వ చట్టము)

[18, ఆగస్టు, 2010]

*దేశములోని చికిత్సాపరమైన సంస్థల రిజిస్ట్రీకరణ మరియు క్రమబద్ధీకరణ మరియు దానికి సంబంధించిన లేక ఆనుషంగికమైన విషయముల కొరకును నిబంధించుటకైన చట్టము.*

చికిత్సాపరమైన సంస్థలచే అందించబడు సౌకర్యములు మరియు సేవల యొక్క కనీస ప్రమాణములను విహితపరచవలెనను ఉద్దేశ్యముతో వాటిని రిజిస్ట్రీకరించుట మరియు క్రమబద్ధీకరించుట ఆవశ్యకమని భావించినందుననూ తద్వారా ప్రజారోగ్యమును మెరుగు పరచుటను సాధించుటకై సంవిధానపు 47వ అనుచ్ఛేదపు ఆజ్ఞానుసారముగా ఉండుట కొరకునూ;

మరియు సంవిధానము యొక్క 249 మరియు 250 అనుచ్ఛేదములలో నిబంధించబడిన వాటిపై తప్ప, రాజ్యములకు సంబంధించి పైన పేర్కొనబడిన ఏ విషయములకైనను శాసనములు చేయుటకు పార్లమెంటుకు అధికారము లేనందుననూ;

మరియు సంవిధానము యొక్క 252వ అనుచ్ఛేదపు ఖండము (1)ని పురస్కరించు కొని, పార్లమెంటుచే చేయబడు శాసనము ద్వారా వారి రాజ్యములలో పైన పేర్కొనిన విషయములను క్రమబద్ధీకరించుటకు, అరుణాచల్ ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, మిజోరం మరియు సిక్కిం రాజ్యముల శాసన మండలుల సదనములచే తీర్మానములు జారీచేయబడి నందుననూ;

భారత గణరాజ్యము యొక్క అరవై ఒకటవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

## అధ్యాయము - I

## ప్రారంభిక

సంగ్రహనామము, వర్తింపు మరియు ప్రారంభము.

1.(1) ఈ చట్టమును చికిత్సాపరమైన సంస్థల (రిజిస్ట్రీకరణ మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2010 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, ప్రధమతః అరుణాచల్ ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, మిజోరాం మరియు సిక్కిం రాజ్యములకు మరియు సంఘ రాజ్య క్షేత్రములన్నింటికి వర్తించును; మరియు సంవిధానము యొక్క 252వ అనుచ్ఛేదపు ఖండము (1) క్రింద ఈ విషయములో ఈ చట్టమును అవలంభించుటకు తీర్మానము జారీచేయబడినట్టి ఇతర రాజ్యమునకు వర్తించును.

(3). ఇది, అరుణాచల్ ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, మిజోరాం, మరియు సిక్కిం రాజ్యములలో వెంటనే మరియు సంఘ రాజ్య క్షేత్రములలో కేంద్ర ప్రభుత్వము, రాజ పత్రములో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన, మరియు సంవిధానము యొక్క 252వ అనుచ్ఛేదపు ఖండము (1) క్రింద ఈ చట్టమును అంగీకరించు ఏదేని ఇతర రాజ్యములో అట్టి అమలు తేదీన అమలులోనికి వచ్చును; మరియు ఏదేని రాజ్యము లేక సంఘ రాజ్య క్షేత్రములో ఈ చట్టము యొక్క ప్రారంభమునకు సంబంధించిన ఏదేని నిర్దేశమునకు, అట్టి రాజ్యము లేక సంఘ రాజ్య క్షేత్రములో ఈ చట్టము అమలులోనికి వచ్చిన తేదీ అని అర్థము:

అయితే, చికిత్సాపరమైన సంస్థల యొక్క వివిధ వర్గాలకు మరియు గుర్తించబడిన వివిధ వైద్య విధానాలకు వివిధ తేదీలను నియతము చేయవచ్చును.

నిర్వచనములు.

2. ఈ చట్టములో సందర్భమును బట్టి అర్థము వేరు విధముగా ఉన్ననే తప్ప,-

(ఎ) "ప్రాధికార సంస్థ" అనగా 10వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటుచేసిన జిల్లా రిజిస్ట్రీకరణ ప్రాధికార సంస్థ అని అర్థము;

(బి) "ధ్రువపత్రము" అనగా 30వ పరిచ్ఛేదము క్రింద జారీచేయబడిన రిజిస్ట్రీకరణ ధ్రువపత్రము అని అర్థము;

(సి) "చికిత్సాపరమైన సంస్థ" అనగా,-

(i) నిగమితమొనర్చబడిననూ లేదా లేకున్ననూ, ఏ పేరుతో పిలువబడుతున్నదైనను, గుర్తింపు పొందిన వైద్య విధానంలో అనారోగ్యము, హాని, అంగ వైకల్యము, అసహజత లేక గర్భధారణల యందు రోగ నిర్ధారణ, చికిత్స లేక సంరక్షణలకైన సేవలు, సౌకర్యములు అందించుటకై ఎవరేని వ్యక్తి లేక వ్యక్తుల నికాయముచే స్థాపించబడి మరియు నియంత్రించబడుచున్న లేక నిర్వహించ బడుచున్న వైద్యశాల, ప్రసూతి గృహము, నర్సింగ్ హోం, ఔషధాలయము, చికిత్సాలయము, ఆరోగ్య కేంద్రము లేక సంస్థ అని అర్థము; లేక

(ii) నిగమిత మొనర్చబడినను లేదా లేకున్ననూ, ప్రయోగశాల లేక ఇతర వైద్య పరికరముల సహాయముతో, రోగ నిర్ధారణ లేక చికిత్సాపరమైన, రోగ లక్షణ సంబంధమైన, బాక్టీరియా సంబంధమైన, జన్యుపరమైన, రేడియోలజీ సంబంధ మైన, రసాయనిక సంబంధమైన, జీవసంబంధమైన వ్యాధుల పరీక్షలను నిర్వర్తించుట లేక ఇతర రోగ నిర్ధారణ లేక పరీక్షలను నిర్వర్తించు సేవలకు సంబంధించి ఉప-ఖండము (i) లో నిర్దిష్టపరచిన సంస్థలో భాగంగా ఎవరేని వ్యక్తి లేక వ్యక్తుల నికాయముచే స్థాపించబడి మరియు నియంత్రించబడు చున్న లేక నిర్వహించబడుచున్న లేక స్వతంత్ర ప్రతిపత్తితో స్థాపించబడిన స్థలము అని అర్థము;

మరియు ఇందులో ఈ క్రింది వారిచే స్వామ్యము కలిగి, నియంత్రించబడు చున్న లేక నిర్వహించబడుచున్న చికిత్సాపరమైన సంస్థ చేరియుండును-

(ఎ) ప్రభుత్వము లేక ప్రభుత్వ శాఖ;

(బి) పబ్లికుదైననూ లేక ప్రైవేటుదైనను ఒక ట్రస్టు;

(సి) ప్రభుత్వ స్వామిత్వమున్ననూ లేక లేకున్ననూ, కేంద్ర ప్రొవిన్సియల్ లేక రాజ్య చట్టము క్రింద రిజిస్ట్రీకృతమైన కార్పొరేషను (సంఘముతో సహా);

(డి) స్థానిక ప్రాధికార సంస్థ; మరియు

(ఇ) ఏకైక డాక్టరు,

అయితే ఇందులో సాయుధ బలగములచే స్వామిత్వము కలిగి నియంత్రించబడు చున్న లేక నిర్వహించబడుచున్న చికిత్సాపరమైన సంస్థలు చేరియుండవు.

1950లోని 46వది.
1950లోని 45వది.
1957లోని 62వది.

<u>విశదీకరణ</u>:- ఈ ఖండపు ప్రయోజనము కొరకు "సాయుధ బలగములు" అనగా సైనిక చట్టము, 1950, వైమానిక దళ చట్టము, 1950 మరియు నావికా చట్టము, 1957ల క్రింద ఏర్పాటు చేయబడిన బలగములు అని అర్థము;

(డి) "అత్యవసర వైద్య పరిస్థితి" అనగా సత్వర వైద్య పరిచర్య లోపం వలన ఈ క్రింది స్థితి సహేతుకంగా ఊహించినట్టి తగినంత తీవ్రత (తీవ్రమైన నొప్పితో సహా) యొక్క తీవ్రమైన లక్షణాలచే తానుగా వ్యక్తమగు వైద్య పరిస్థితి అని అర్థము, అవేవనగా:-

(i) వ్యక్తి ఆరోగ్యము లేక గర్భముతోనున్న మహిళకు సంబంధించినంత వరకు మహిళ లేక జన్మించని ఆమె శిశువు యొక్క ఆరోగ్యము తీవ్రమైన ప్రమాద స్థితిలో ఉండుట; లేక

(ii) శారీరక పనుల యందు తీవ్రమైన అశక్తత కలిగియుండుట;

(iii) ఏదేని అవయము లేక శరీర భాగము తీవ్రముగా పనిచేయకపోవుట;

(ఇ) "జాతీయ మండలి" అనగా 3వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన చికిత్సాపరమైన సంస్థల జాతీయ మండలి అని అర్థము;

(ఎఫ్) "అధిసూచన" అనగా అధికారిక రాజపత్రములో ప్రచురించబడిన అధిసూచన అని అర్థము;

(జి) "విహిత" అనగా కేంద్ర ప్రభుత్వము లేక సందర్భానుసారముగా రాజ్య ప్రభుత్వముచే ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల ద్వారా విహితపరచిన అని అర్థము;

(హెచ్) "గుర్తింపు పొందిన వైద్య విధానము" అనగా అల్లోపతి, యోగ, ప్రకృతి వైద్యము, ఆయుర్వేద, హోమియోపతి, సిద్ధ మరియు యునాని వైద్య విధానములు లేక కేంద్ర ప్రభుత్వముచే గుర్తింపబడు ఏదేని ఇతర వైద్య విధానము అని అర్థము;

(ఐ) "రిజిస్టరు" అనగా రిజిస్ట్రీకరణ చేయబడిన చికిత్సాపరమైన సంస్థల సంఖ్యతో కూడియుండి వరుసగా ఈ చట్టము యొక్క 37, 38 మరియు 39వ పరిచ్ఛేదముల క్రింద ప్రాధికార సంస్థ, రాజ్య ప్రభుత్వము లేక కేంద్ర ప్రభుత్వముచే నిర్వహించబడు రిజిస్టరు అని అర్థము;

(జె) "రిజిస్ట్రీకరణ" అనగా 11వ పరిచ్ఛేదము క్రింద రిజిస్టరు చేయుట అని అర్థము మరియు రిజిస్ట్రేషను లేక రిజిస్ట్రీకృత అను పదబంధములను తదనుసారముగా అన్వయించుకొనవలెను;

(కె) "నియమములు" అనగా ఈ చట్టము క్రింద చేయబడిన నియమములు అని అర్థము;

(ఎల్) "అనుసూచి" అనగా ఈ చట్టమునకు జతపరచిన అనుసూచి అని అర్థము;

(ఎమ్) "ప్రమాణములు" అనగా చికిత్సాపరమైన సంస్థలను రిజిస్ట్రీకరించుటకు 12వ పరిచ్ఛేదము క్రింద కేంద్ర ప్రభుత్వముచే విహితపరచబడునట్టి షరతులు అని అర్థము;

(ఎన్) ఒక సంఘ రాజ్య క్షేత్రమునకు సంబంధించినంత వరకు "రాజ్య ప్రభుత్వము" అనగా సంవిధానము యొక్క 239వ అనుచ్ఛేదము క్రింద నియమించబడిన పాలకుడు అని అర్థము; మరియు

(ఓ) "స్థిరీకరించు" (వాటి యొక్క వ్యాకరణ వైవిధ్యములు మరియు మూల పద బంధముతోసహా) అనగా, ఖండము (డి)లో నిర్దిష్టపరిచిన అత్యవసర వైద్య పరిస్థితికి సంబంధించి చికిత్సాపరమైన సంస్థ నుండి ఒక వ్యక్తిని తరలించు సమయమున సంభవించు లేదా సంభవించదగు భౌతిక క్షీణ పరిస్థితి లేదనే అంచనాకు అవసరమైనట్టి వైద్య చికిత్సను అందజేయుట అని అర్థము.

## అధ్యాయము - II
## చికిత్సాపరమైన సంస్థల జాతీయ మండలి.

జాతీయ మండలి స్థాపన.

3.(1) ఈ చట్టము నిమిత్తము, కేంద్ర ప్రభుత్వము ఈ విషయములో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీ నుండి చికిత్సాపరమైన సంస్థల జాతీయ మండలి అని పిలువబడు ఒక మండలిని స్థాపించవలెను.

(2) జాతీయ మండలి ఈ క్రింది వారితో కూడి యుండును,-

(ఎ) ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖలోని ఆరోగ్యసేవ యొక్క పదవి రీత్యా డైరెక్టరు-జనరలు. ఈయన ఛైర్-పర్సన్ గా ఉందురు.

(1948లోని 16వది) (బి) (i) దంతవైద్యుల చట్టము, 1948 యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద సంఘటితము చేయబడిన భారత దంత వైద్యుల పరిషత్తు;

(1956లోని 102వది) (ii) భారతీయ వైద్య పరిషత్తు చట్టము, 1956 యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద సంఘటితము చేయబడిన భారత వైద్య పరిషత్తు;

(1947లోని 48వది) (iii) భారతీయ నర్సింగు పరిషత్తు చట్టము, 1947 యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద సంఘటితము చేయబడిన భారత నర్సింగు పరిషత్తు;

(1948లోని 8వది) (iv) ఔషధ (ఫార్మసీ) చట్టము, 1948 యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద సంఘటితము చేయబడిన భారత ఔషధ పరిషత్తు

నుండి ఒక్కొక్కరు చొప్పున ఎన్నుకొనబడు నలుగురు ప్రతినిధులు;

(1970లోని 48వది) (సి) భారతీయ కేంద్ర వైద్య పరిషత్తు చట్టము, 1970 యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద సంఘటితము చేయబడిన ఆయుర్వేద, సిద్ధ మరియు యునాని వైద్య విధానములకు ప్రాతినిధ్యము వహించుచున్న భారతీయ కేంద్ర వైద్య పరిషత్తుచే ఎన్నుకొనబడు ముగ్గురు ప్రతినిధులు;

(1973లోని 59వది) (డి) హోమియోపతి కేంద్ర పరిషత్తు చట్టము, 1973 యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద సంఘటితము చేయబడిన కేంద్ర హోమియోపతి పరిషత్తుచే ఎన్నుకొనబడు ప్రతినిధి ఒకరు;

(ఇ) భారతీయ వైద్య అసోసియేషను యొక్క కేంద్ర పరిషత్తుచే ఎన్నుకొనబడు ప్రతినిధి ఒకరు;

(1986లోని 63వది) (ఎఫ్) భారతీయ ప్రమాణ కేంద్రముల చట్టము, 1986 యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద సంఘటితము చేయబడిన భారతీయ ప్రమాణముల బ్యూరో యొక్క ప్రతినిధి ఒకరు;

(1956లోని 37వది) (జి) రాజ్యముల పునర్ వ్యవస్థీకరణ చట్టము, 1956 యొక్క 15వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన ప్రాంతీయ పరిషత్తు నుండి ఇద్దరు ప్రతినిధులు;

(1971లోని 84వది) (హెచ్) ఉత్తర-ఈశాన్య పరిషత్తు చట్టము, 1971 యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన ఉత్తర-ఈశాన్య పరిషత్తు నుండి ఇద్దరు ప్రతినిధులు;

(ఐ) ఖండము (బి) క్రింద ప్రాతినిధ్యము ఈయబడిన విధానములు మినహా, పారా మెడికల్ విధానముల నుండి ఒక ప్రతినిధి;

(జె) జాతీయ స్థాయి వినియోగదారుల సంఘము నుండి కేంద్ర ప్రభుత్వముచే నామనిర్దేశము చేయబడు ఇద్దరు ప్రతినిధులు;

(కె) ఆయుర్వేద, సిద్ధ మరియు యునానీకి సంబంధించిన వైద్య విధానముల అసోసియేషను నుండి కేంద్ర ప్రభుత్వముచే నామనిర్దేశము చేయబడు ఒక ప్రతినిధి;

(ఎల్) భారత నాణ్యతా పరిషత్తు యొక్క పదవి రీత్యా కార్యదర్శి-జనరలు.

(3) జాతీయ మండలి యొక్క నామనిర్దేశిత సభ్యులు మూడు సంవత్సరములు పదవి యందుండెదరు, అయితే, గరిష్ఠముగా మరియొక మూడు సంవత్సరముల కాలావధికి తిరిగి నామనిర్దేశము చేయబడుటకు అర్హులై ఉండెదరు.

(4) జాతీయ మండలి యొక్క ఎన్నుకొనబడిన సభ్యులు మూడు సంవత్సరములు పదవియందుండెదరు, అయితే తిరిగి ఎన్నుకొనబడుబడుటకు అర్హులై ఉండెదరు:

అయితే, నామనిర్దేశితుడైన లేక సందర్భనుసారముగా ఎన్నుకొనబడిన వ్యక్తి, తాను పరిషత్తుకి నామనిర్దేశితుడైన లేక ఎన్నుకొనబడిన దానిని పురస్కరించుకొని అతడు పదవి నియామకము చేయబడినప్పటి వరకు అట్టి కాలావధికి పదవియందుండును.

(5) జాతీయ మండలి సభ్యులు కేంద్ర ప్రభుత్వముచే విహితపరచబడునట్టి భత్యములకు అర్హత కలిగియుందురు.

(6) కేంద్ర ప్రభుత్వము యొక్క పూర్వానుమోదమునకు అధ్యధీనమై, జాతీయ మండలి, కోరమును నిర్ధిష్టపరచుటకు మరియు తన స్వంత ప్రక్రియను నియంత్రించుటకు ఉప-విధులను చేయవచ్చును మరియు తాను వ్యవహరించదలచిన కార్యకలాపములనంతటిని నిర్వహించవచ్చును.

(7) జాతీయ మండలి కనీసము మూడు మాసములకు ఒకసారి సమావేశము కావలెను.

(8) నిర్ధిష్టమైన విషయములను పర్యాలోచించుట కొరకు జాతీయ మండలి, ఉప కమిటీలను సంఘటితము చేయవచ్చును మరియు అట్టి కమిటీలకు జాతీయ మండలి సభ్యులు కానట్టి, తాను సబబని భావించునట్టి వ్యక్తులను, రెండు సంవత్సరములకు మించనట్టి కాలావధికి నియమించవచ్చును.

(9) జాతీయ మండలిలో ఏదేని ఖాళీ ఉన్నప్పటికినీ, దాని యొక్క కృత్యములను నిర్వ ర్తించవచ్చును.

(10) కేంద్ర ప్రభుత్వముచే విహితపరచబడునట్టి వ్యక్తిని కేంద్ర ప్రభుత్వము జాతీయ మండలి కార్యదర్శిగా నియమించవలెను మరియు కేంద్ర ప్రభుత్వము అవసరమని భావించునట్టి సచివాలయ మరియు ఇతర సిబ్బందిని జాతీయ మండలికి సమకూర్చవచ్చును.

సభ్యునిగా నియమించ బడుటకు నిరర్హతలు.

4. ఒక వ్యక్తి, జాతీయ మండలి యొక్క సభ్యునిగా నియమింపబడుటకు, అతడు,-

(ఎ) కేంద్ర ప్రభుత్వ అభిప్రాయములో నీతిబాహ్యాతతో కూడిన అపరాధమునకు దోషస్థాపితుడై మరియు కారావాస శిక్షకు గురి అయినచో; లేక

(బి) అనునుమ్మ క్త దివాలా దారుడైనచో; లేక

(సి) అస్వస్థచిత్తుడైయుండి మరియు ఆ విధంగా సమర్ధ న్యాయ స్థానముచే ప్రఖ్యానించబడినచో; లేక

(డి) ప్రభుత్వ స్వామిత్వము కలిగిన లేక దానిచే నియంత్రించబడుతున్న కార్పొరేషను లేక ప్రభుత్వ సేవ నుండి తొలగించబడినచో లేక బర్తరఫ్ చేయబడినచో; లేక

(ఇ) కేంద్ర ప్రభుత్వ అభిప్రాయములో అట్టి సభ్యునిగా తన కృత్యములను నిర్వ ర్తించుట, పరిషత్తు యొక్క అట్టి విత్తీయ లేక ఇతర హితములకు భంగకరమని భావించినచో;

నిరర్హుడగును.

జాతీయ మండలి కృత్యములు.

5. జాతీయ మండలి,-

(ఎ) ఈ చట్టము ప్రారంభమైన తేదీ నుండి రెండు సంవత్సరముల లోపుగా చికిత్సాపరమైన సంస్థల జాతీయ రిజిస్టరును సంకలనము చేయవలెను మరియు దానిని ప్రచురింపజేయవలెను;

(బి) చికిత్సాపరమైన సంస్థలను వివిధ శ్రేణులుగా వర్గీకరించవలెను;

(సి) కనీస ప్రమాణములను మరియు వాటి నియతకాలిక పునర్విలోకనం అభివృద్ధి పరచవలెను;

(డి) స్థాపించినప్పటి నుండి రెండు సంవత్సరముల కాలావధి లోపు చికిత్సాపర మైన సంస్థలచే సరియైన ఆరోగ్య సంరక్షణను చేకూర్చుటకై ప్రాథమిక స్థాయి ప్రమాణములను నిర్ధారించవలెను;

(ఇ) చికిత్సాపరమైన సంస్థలకు సంబంధించిన గణాంకములను సేకరించవలెను;

(ఎఫ్) కేంద్ర ప్రభుత్వముచే ఆయా సమయములందు నిర్ధారించబడిన ఏవేని ఇతర కృత్యములను నిర్వ ర్తించవలెను.

సలహా లేక సహాయమును పొందుటకు అధికారము.

6. జాతీయ మండలి, ఈ చట్టము యొక్క నిబంధనలను అమలుపరచుటలో ఎవరేని వ్యక్తి, లేక నికాయము యొక్క సహాయము లేక సలహా అవసరమని భావించునో అట్టి వ్యక్తి లేక నికాయముతో తానుగా సహ సంబంధము ఏర్పరచుకొనవచ్చును.

జాతీయ మండలి సంప్రదింపుల ఆదేశికను అనుసరించుట.

7. జాతీయ మండలి, విహితపరచబడునట్టి ప్రక్రియననుసరించి చికిత్సాపరమైన సంస్థల ప్రమాణములను మరియు వర్గీకరణను నిర్ధారించుట కొరకు సంప్రదింపుల ఆదేశికను అనుసరించవలెను.

## అధ్యాయము - III
## చికిత్సాపరమైన సంస్థల రిజిస్ట్రీకరణ మరియు ప్రమాణములు.

వైద్య చికిత్స సంస్థల రాజ్య పరిషత్తు.

8.(1) ప్రతి రాజ్యప్రభుత్వము, అధిసూచన ద్వారా, వైద్య చికిత్స సంస్థలకైన రాజ్య పరిషత్తుని లేక సందర్భానుసారముగా వైద్య చికిత్స సంస్థలకైన సంఘ రాజ్య క్షేత్ర పరిషత్తుని సంఘటితము చేయవలెను.

(2) రాజ్య పరిషత్తు లేక సందర్భానుసారముగా సంఘ రాజ్య క్షేత్ర పరిషత్తు ఈ క్రింది సభ్యులతో కూడియుండును, వారెవరనగా,-

(ఎ) ఆరోగ్య కార్యదర్శి, పదవిరీత్యా - ఈయన ఛైర్మన్‌గా ఉందురు;

(బి) వైద్య సేవల డైరెక్టరు, పదవిరీత్యా - సభ్య కార్యదర్శి;

(సి) భారతీయ వైద్య విధానముల వివిధ విభాగముల డైరెక్టర్లు- పదవిరీత్యా సభ్యులు;

(డి) ఈ క్రింది కార్య నిర్వహణా కమిటీలచే ఎన్నుకొనబడు ఒక్కొక్క ప్రతినిధి;

(i) భారత రాజ్య వైద్య పరిషత్తు;
(ii) భారత రాజ్య దంత పరిషత్తు;
(iii) భారత రాజ్య నర్సింగు పరిషత్తు;
(iv) భారత రాజ్య ఫార్మసీ పరిషత్తు;

(ఇ) ఆయుర్వేద, సిద్ధ మరియు యునాని వైద్య విధానములకు ప్రాతినిధ్యము వహించు భారతీయ వైద్య రాజ్య పరిషత్తు లేక సందర్భానుసారముగా సంఘ రాజ్య క్షేత్ర పరిషత్తు యొక్క కార్యవర్గముచే ఎన్నుకొనబడు ప్రతినిధులు ముగ్గురు;

(ఎఫ్) భారతీయ వైద్య అసోసియేషన్ యొక్క రాజ్య పరిషత్తుచే ఎన్నుకొనబడు ప్రతినిధి ఒకరు;

(జి) పారామెడికల్ విధానములలోని ప్రతినిధి ఒకరు;

(హెచ్) వైద్య రంగములో పనిచేయుచున్న రాజ్య స్థాయి వినియోగదారుల సంఘము లేక ప్రఖ్యాతి చెందిన ప్రభుత్వేతర వ్యవస్థల నుండి ఇద్దరు ప్రతినిధులు;

(3) రాజ్య పరిషత్తు లేక సందర్భానుసారముగా సంఘ రాజ్య క్షేత్ర పరిషత్తు యొక్క నామనిర్దేశిత సభ్యుడు మూడు సంవత్సరముల కాలావధి వరకు పదవి యందుండును, అయితే గరిష్ఠముగా మరియొక మూడు సంవత్సరముల కాలావధికి తిరిగి నామనిర్దేశము చేయబడుటకు అర్హుడైయుండును.

(4) రాజ్య పరిషత్తు లేక సందర్భానుసారముగా సంఘ రాజ్య క్షేత్ర పరిషత్తు యొక్క ఎన్నుకొనబడిన సభ్యులు మూడు సంవత్సరముల కాలావధి వరకు పదవియందుండును, అయితే తిరిగి ఎన్నుకొనబడుటకు అర్హులై యుండును:

అయితే, నామనిర్దేశితుడైన లేక సందర్భానుసారముగా ఎన్నుకొనబడిన వ్యక్తి, తాను రాజ్యపరిషత్తుకి లేక సందర్భానుసారముగా సంఘ రాజ్య క్షేత్ర పరిషత్తుకి నామనిర్దేశితుడైన లేక ఎన్నుకొనబడిన దానిని పురస్కరించుకొని పదవీ నియామకము చేయబడినప్పటి నుండి పదవి నిర్వహించవలసియున్నంత కాలము వరకు పదవి యుందుండును.

(5) రాజ్య పరిషత్తు లేక సంఘ రాజ్య క్షేత్ర పరిషత్తు ఈ క్రింది కృత్యములను నిర్వర్తించవలెను, అవేవనగా:-

(ఎ) చికిత్సాపరమైన సంస్థల రాజ్య రిజిస్టరులను సంకలనము చేయుట మరియు ఎప్పటికప్పుడు సరిచూచుట;

(బి) జాతీయ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు సరిచూచుట కొరకు నెలవారీ రిటర్నులను పంపించుట;

(సి) జాతీయ మండలిలో రాజ్యమునకు ప్రాతినిధ్యము వహించుట;

(డి) ప్రాధికార సంస్థ యొక్క ఉత్తర్వులపై అపీళ్లను ఆకర్ణించుట; మరియు

(ఇ) ప్రమాణముల అమలు స్థితిగతులపై నివేదికను వారి సంబంధిత రాజ్యములలో వార్షిక ప్రాతిపదికను ప్రచురించుట.

జాతీయ మండలికి సమాచారమును అందించుట.

9. రాజ్యములోని చికిత్సాపరమైన సంస్థల యొక్క రాజ్య రిజిస్టరును సంకలనము చేయుట, మరియు దానిని ఎప్పటికప్పుడు సరిచూచుట మరియు జాతీయ రిజిస్టరును ఎప్పటికప్పుడు సరిచూచుటకుగాను నెలవారీ నివేదికలను డిజిటల్ రూపములో పంపించుట చికిత్సాపరమైన సంస్థల రాజ్య పరిషత్తు యొక్క బాధ్యతయై ఉండును.

రిజిస్ట్రీకరణ కొరకు ప్రాధికార సంస్థ.

10.(1) రాజ్య ప్రభుత్వము, అధిసూచన ద్వారా, ప్రతి జిల్లాలోని చికిత్సాపరమైన సంస్థల రిజిస్ట్రీకరణ కొరకు జిల్లా రిజిస్ట్రీకరణ ప్రాధికార సంస్థ అని పిలువబడు ప్రాధికార సంస్థ నొకదానిని ఈ క్రింది సభ్యులతో ఏర్పాటుచేయవలెను, వారెవరనగా:-

(ఎ) జిల్లా కలెక్టరు - ఛైర్-పర్సన్;

(బి) జిల్లా ఆరోగ్య అధికారి - కన్వీనరు;

(సి) కేంద్ర ప్రభుత్వముచే విహితపరచబడునట్టి నిబంధనలు మరియు షరతులతో అట్టి అర్హతలు కలిగియున్నట్టి సభ్యులు ముగ్గురు.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో ఏమి ఉన్నప్పటికినీ, 14వ పరిచ్ఛేదము క్రింద చికిత్సాపరమైన సంస్థల తాత్కాలిక రిజిస్ట్రీకరణ నిమిత్తము, జిల్లా ఆరోగ్య అధికారి లేక ప్రధాన వైద్య అధికారి (ఏ పేరుతో పిలువబడినప్పటికినీ) విహితపరచబడు ప్రక్రియననుసరించి ప్రాధికార సంస్థ యొక్క అధికారములను వినియోగించవలెను.

చికిత్సాపరమైన సంస్థల రిజిస్ట్రీకరణ.

11. ఈ చట్టము యొక్క నిబంధనలననుసరించి తగురీతిగ రిజిస్ట్రీకరణ చేయబడిననే తప్ప, ఏ వ్యక్తియు చికిత్సాపరమైన సంస్థలను నడుపరాదు.

రిజిస్ట్రీకరణ షరతు.

12.(1) రిజిస్ట్రీకరణ మరియు కొనసాగించుట కొరకు ప్రతి యొక చికిత్సాపరమైన సంస్థ ఈ క్రింది షరతులను నెరవేర్చవలెను, అవేవనగా:-

(i) విహితపరచబడు విధంగా సౌకర్యముల మరియు సేవల కనీస ప్రమాణములు;

(ii) విహితపరచబడు విధంగా కనీస సిబ్బంది ఆవశ్యకత;

(iii) విహితపరచబడు విధంగా రికార్డుల నిర్వహణ మరియు నివేదించుటకైన నిబంధనలు;

(iv) విహితపరచబడునట్టి ఇతర షరతులు.

(2) చికిత్సాపరమైన సంస్థకు వచ్చిన లేక తీసుకొని రాబడిన ఎవరేని వ్యక్తి యొక్క అత్యవసర వైద్య స్థితిని స్థిరీకరించుటకు చికిత్సాపరమైన సంస్థ తన వద్ద నున్న సిబ్బంది మరియు సౌకర్యములతో, అవసరమగునట్టి వైద్య పరీక్ష మరియు చికిత్సను అందించవలెను.

చికిత్సాపరమైన సంస్థల వర్గీకరణ.

13.(1) వివిధ విధానములు కలిగిన చికిత్సాపరమైన సంస్థను ఆయాసమయము లందు కేంద్ర ప్రభుత్వముచే విహితపరచబడునట్టి శ్రేణులుగా వర్గీకరించవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించిన వివిధ శ్రేణుల వర్గీకరణకు వివిధ ప్రమాణములను విహితపరచవలెను:

అయితే, చికిత్సాపరమైన సంస్థల ప్రమాణములను విహితపరచుటలో కేంద్ర ప్రభుత్వము స్థానిక పరిస్థితులను దృష్టియందుంచుకొనవలెను.

## అధ్యాయము - IV
## రిజిస్ట్రీకరణ ప్రక్రియ.

తాత్కాలిక రిజిస్ట్రీకరణ ధ్రువపత్రము కొరకు దరఖాస్తు.

14.(1) 10వ పరిచ్ఛేదము క్రింద చికిత్సాపరమైన సంస్థల రిజిస్ట్రీకరణ కొరకు విహితపరచబడిన ఫీజుతో పాటుగా విహితపరచబడిన ప్రరూపములో ప్రాధికార సంస్థకు దరఖాస్తు చేయవలెను.

(2) దరఖాస్తు వ్యక్తిగతముగా లేక పోస్టు ద్వారా లేక ఆన్ లైన్ ద్వారా చేయవలెను.

(3) దరఖాస్తు ఈ చట్టము లేక దాని క్రింద చేయబడిన నియమముల ద్వారా విహితపరచబడునట్టి ప్రరూపములో మరియు అట్టి వివరములతో కూడి యుండవలెను.

(4) ఈ చట్టము ప్రారంభ సమయము నాటికి ఏదేని చికిత్సాపరమైన సంస్థ అస్తిత్వములో ఉన్నయెడల, ఈ చట్టము యొక్క ప్రారంభపు తేదీ నుండి ఒక సంవత్సరము లోపుగా దాని రిజిస్ట్రీకరణ కొరకు దరఖాస్తు చేసుకొనవలెను మరియు ఈ చట్టము ప్రారంభ మైన తరువాత అస్తిత్వము లోనికి వచ్చిన చికిత్సాపరమైన సంస్థ అది స్థాపించబడిన తేదీ నుండి ఆరు మాసముల కాలావధి లోపుగా శాశ్వత రిజిస్ట్రీకరణ కొరకు దరఖాస్తు చేయవలెను.

(5) రిజిస్ట్రీకరణ అవసరమైనట్టి ఏదేని చికిత్సాపరమైన సంస్థ, అస్తిత్వములోనున్న ఏదేని శాసనము క్రింద రిజిస్టరై యున్నచో, అప్పుడు కూడ ఉప-పరిచ్ఛేదము (1) క్రింద నిర్దేశించినట్లుగా అది రిజిస్ట్రీకరణ కొరకు దరఖాస్తు చేయవలెను.

తాత్కాలిక ధ్రువపత్రము.

15. ప్రాధికార సంస్థ, దరఖాస్తు అందిన తేదీ నుండి పది దినముల కాలావధి లోపుగా, విహితపరచబడునట్టి ప్రరూపములో, మరియు అట్టి వివరములు మరియు అట్టి సమాచారమును కలిగియున్నట్టి తాత్కాలిక రిజిస్ట్రీకరణ ధ్రువపత్రమును దరఖాస్తుదారునికి మంజూరుచేయవలెను.

తాత్కాలిక రిజిస్ట్రీకరణకు ముందస్తు పరిశీలన ఉండదు.

16.(1) తాత్కాలిక రిజిస్ట్రీకరణను మంజూరు చేయుటకు ప్రాధికార సంస్థ ఏదేని ముందస్తు పరిశీలనను చేపట్టరాదు.

(2) తాత్కాలిక రిజిస్ట్రీకరణ ధ్రువపత్రము మంజూరు చేయబడినప్పటికినీ, ప్రాధికార సంస్థ, తాత్కాలికముగా రిజిస్ట్రీకరణ మంజూరు చేసిన నలుబది ఐదు దినముల కాలావధి లోపుగా, అట్లు తాత్కాలికముగా రిజిస్ట్రీకరించిన చికిత్సాపరమైన సంస్థ యొక్క వివరములన్నింటిని విహితపరచబడునట్టి రీతిలో ప్రచురింపజేయవలెను.

తాత్కాలిక రిజిస్ట్రీకరణ యొక్క శాసన మాన్యత

17. 23వ పరిచ్ఛేదపు నిబంధనలకు అధ్యదీనమై, ప్రతియొక తాత్కాలిక రిజిస్ట్రీకరణ, రిజిస్ట్రీకరణ ధ్రువపత్రమును జారీచేసిన తేదీ నుండి పన్నెండవ మాసము యొక్క చివరి దినము వరకు శాసనమాన్యమై ఉండును మరియు అట్టి రిజిస్ట్రీకరణ నవీకరించదగినదై ఉండును.

రిజిస్ట్రీకరణ ధ్రువపత్రమును ప్రదర్శించుట.

18. ధ్రువపత్రమును, చికిత్సాపరమైన సంస్థలో స్పష్టంగా కనిపించు స్థలములో అట్టి సంస్థను సందర్శించు ప్రతి యొకరికి కనుపించునట్టి రీతిలో అతికించవలెను.

ధ్రువపత్రపు నకలు ప్రతి.

19. ధ్రువపత్రము పోగొట్టుకొనబడిన, నాశము చేయబడిన, వికృతమైన లేక చెడిపోయిన సందర్భములో ప్రాధికార సంస్థ చికిత్సాపరమైన సంస్థ యొక్క అభ్యర్థనపై మరియు విహిత పరచబడునట్టి ఫీజును చెల్లించిన మీదట ధ్రువపత్రపు నకలు ప్రతిని జారీచేయవలెను.

ధ్రువపత్రము బదలాయించదగనిదై ఉండును.

20.(1) రిజిస్ట్రీకరణ ధ్రువపత్రము బదలాయించదగనిదై ఉండును.

(2) చికిత్సాపరమైన సంస్థ యొక్క స్వామ్యము లేక నిర్వహణలో మార్పు జరిగిన పక్షములో అట్టి మార్పును గురించి విహితపరచబడు రీతిలో ప్రాధికార సంస్థకు తెలియజేయవలెను.

(3) చికిత్సాపరమైన సంస్థగా వర్గము లేక ప్రదేశములో మార్పు సంభవించిన సందర్భములో లేక కృత్యముల నుండి విరమించినపుడు అట్టి చికిత్సాపరమైన సంస్థకు సంబంధించిన రిజిస్ట్రీకరణ ధ్రువపత్రమును ప్రాధికార సంస్థకు తిరిగి అప్పగించవలెను మరియు చికిత్సాపరమైన సంస్థ సరిక్రొత్తగా రిజిస్ట్రీకరణ ధ్రువపత్రము కొరకు దరఖాస్తు చేయవలెను.

రిజిస్ట్రీకరణ సమాప్తి ప్రచురణ.

21. ప్రాధికార సంస్థ, రిజిస్ట్రీకరణ కాలావధి సమాప్తియైన చికిత్సాపరమైన సంస్థల పేర్లను విహితపరచబడునట్టి సమయములోగా మరియు అట్టి రీతిలో ప్రచురింప జేయవలెను.

రిజిస్ట్రీకరణ యొక్క నవీకరణ.

22. రిజిస్ట్రీకరణ యొక్క నవీకరణ కొరకైన దరఖాస్తును తాత్కాలిక రిజిస్ట్రీకరణ ధ్రువపత్రపు మాన్యత ముగింపుకు ముందు ముప్పది దినములలో చేయవలెను మరియు తాత్కాలిక రిజిస్ట్రీకరణ కాలావధి ముగింపు తరువాత నవీకరణ కొరకు దరఖాస్తు చేసిన యెడల ప్రాధికార సంస్థ, విహితపరచబడునట్టి హెచ్చించిన ఫీజు చెల్లింపుపై రిజిస్ట్రీకరణ యొక్క నవీకరణను అనుమతించవచ్చును.

తాత్కాలిక రిజిస్ట్రీకరణకు కాలపరిమితి.

23. కేంద్ర ప్రభుత్వముచే చికిత్సాపరమైన సంస్థలకు సంబంధించిన ప్రమాణములను అధిసూచించబడినపుడు ఈ క్రింది గడువు దాటిన మీదట, తాత్కాలిక రిజిస్ట్రీకరణను లేక నవీకరణను మంజూరు చేయరాదు,-

(i) ఈ చట్టపు ప్రారంభమునకు ముందు అస్తిత్వములోనికి వచ్చిన చికిత్సాపర మైన సంస్థల విషయంలో ప్రమాణముల అధిసూచన తేదీ నుండి రెండు సంవత్సరముల కాలావధి;

(ii) ఈ చట్టము ప్రారంభమైన తరువాత అయితే ప్రమాణముల అధిసూచనకు ముందు అస్తిత్వములోనికి వచ్చిన చికిత్సాపరమైన సంస్థల ప్రమాణముల యొక్క అధిసూచన తేదీ నుండి రెండు సంవత్సరముల కాలావధి; మరియు

(iii) ప్రమాణములు అధిసూచింపబడిన తరువాత అస్తిత్వము లోనికి వచ్చిన చికిత్సాపరమైన సంస్థలకు, ప్రమాణముల అధిసూచన తేదీ నుండి ఆరు మాసముల కాలావధి.

శాశ్వత రిజిస్ట్రీకరణ కొరకు దరఖాస్తు.

24. విహితపరచబడునట్టి ఫీజుతో కూడియుండిన మరియు అట్టి ప్రరూపములో, చికిత్సాపరమైన సంస్థలు శాశ్వత రిజిస్ట్రీకరణ కొరకు ప్రాధికార సంస్థకు దరఖాస్తు చేయ వలెను.

దరఖాస్తు సత్యాపన.

25. చికిత్సాపరమైన సంస్థలు, విహితపరచబడునట్టి రీతిలో, విహితపరచబడిన కనీస ప్రమాణములను పాటించినట్లుగా సాక్ష్యమును సమర్పించవలెను.

అభ్యంతరముల దాఖలు కొరకు సమాచారమును ప్రదర్శించుట.

26. చికిత్సాపరమైన సంస్థలు విహితపరచబడిన కనీస ప్రమాణములను పాటించి నట్లుగా అవసరమైన సాక్ష్యమును సమర్పించిన వెంటనే, ప్రాధికార సంస్థ ప్రజలందరికి సమాచారమందించుటకు మరియు వారి అభ్యంతరములు ఏవేని ఉన్నచో వాటిని దాఖలు చేయుటకుగాను శాశ్వత రిజిస్ట్రీకరణ మంజూరు కొరకు ప్రాసెస్ చేయుటకు ముప్పది దినముల కాలావధికి ముందుగా విహితపరచబడిన కనీస ప్రమాణములను పాటించినట్లుగా చికిత్సాపరమైన సంస్థలచే సమర్పించబడిన సాక్ష్యములన్నింటిని, విహితపరచబడునట్టి రీతిలో ప్రదర్శించబడవలెను.

అభ్యంతరములను తెలియపరచుట.

27. పూర్వ పరిచ్ఛేదములో నిర్దేశించబడిన కాలావధి లోపుగా అభ్యంతరములు అందినచో, సమాధానము ఇచ్చుట కొరకై నలుబది ఐదు దినముల కాలావధి లోగా అట్టి అభ్యంతరములను చికిత్సాపరమైన సంస్థలకు తెలియపరచవలెను.

శాశ్వత రిజిస్ట్రీకరణ కొరకైన ప్రమాణములు.

28. కేంద్ర ప్రభుత్వముచే రిజిస్ట్రీకరణ కొరకు విహితపరచబడిన ప్రమాణములను చికిత్సాపరమైన సంస్థ పాటించిన మీదట మాత్రమే శాశ్వత రిజిస్ట్రీకరణను మంజూరు చేయవలెను.

రిజిస్ట్రీకరణను అనుమతించుట లేక నిరాకరించుట.

29. విహితపరచబడిన కాలావధి ముగింపు తరువాత మరియు అప్పటి నుండి ముప్పది దినముల లోపుగా ప్రాధికార సంస్థ,-

(ఎ) దరఖాస్తును శాశ్వత రిజిస్ట్రీకరణకు అనుమతించుచున్నట్లుగా గాని; లేక

(బి) దరఖాస్తును నిరాకరించిట్లుగాగాని

వెంటనే ఉత్తర్వును జారీచేయవలెను:

అయితే, ప్రాధికార సంస్థ, శాశ్వత రిజిస్ట్రీకరణ కొరకైన దరఖాస్తును నిరాకరించుటకు కారణములను నమోదు చేయవలెను.

శాశ్వత రిజిస్ట్రీకరణ ధ్రువపత్రము.

30.(1) ప్రాధికార సంస్థ, చికిత్సాపరమైన సంస్థ యొక్క దరఖాస్తును అనుమతించినచో, అది విహితపరచబడునట్టి వివరములతో కూడిన మరియు అట్టి ప్రరూపములో శాశ్వత రిజిస్ట్రీకరణ ధ్రువపత్రమును జారీచేయవలెను.

(2) ధ్రువపత్రము జారీచేయబడిన తేదీ నుండి ఐదు సంవత్సరముల కాలావధికి మాన్యమై ఉండును.

(3) ఉప-పరిచ్ఛేదము (1) యొక్క నిమిత్తము 18, 19, 20 మరియు 21వ పరిచ్ఛేదముల నిబంధనలను కూడ వర్తింపజేయవలెను.

(4) శాశ్వత రిజిస్ట్రీకరణ ధ్రువపత్రపు మాన్యత ముగింపుకు ముందు ఆరు మాసముల లోపుగా శాశ్వత రిజిస్ట్రీకరణ యొక్క నవీకరణ కొరకు దరఖాస్తు చేయవలెను మరియు నవీకరణ కొరకైన దరఖాస్తును నిర్ణీత కాలావధి లోపుగా సమర్పించ లేకపోయిన సందర్భములో, ప్రాధికార సంస్థ, విహితపరచబడునట్టి హెచ్చించిన ఫీజు మరియు జరిమానాల చెల్లింపుపై రిజిస్ట్రీకరణ యొక్క నవీకరణను అనుమతించవచ్చును.

శాశ్వత రిజిస్ట్రీకరణ కొరకు సరిక్రొత్తగా దరఖాస్తు.

31. 24వ పరిచ్ఛేదము క్రింద, శాశ్వత రిజిస్ట్రీకరణ కొరకు దరఖాస్తును నిరాకరించడమనేది, శాశ్వత రిజిస్ట్రీకరణకు సరికొత్తగా దరఖాస్తు చేయుట నుండి చికిత్సాపరమైన సంస్థను ఆటంకపరచరాదు, మరియు కోరబడిన రీతిగా అట్టి సాక్ష్యాధారమును సమర్పించిన తర్వాత, మొదటి దరఖాస్తును నిరాకరించిన కారణాలపై లోపములను సరిదిద్దవలెను.

రిజిస్ట్రీకరణ రద్దు.

32.(1) ఏదేని చికిత్సాపరమైన సంస్థ రిజిస్ట్రీకరణ అయిన తరువాత ఏ సమయములోనైనా,

(ఎ) రిజిస్ట్రీకరణ కొరకైన షరతులను పాటించలేదని; లేక

(బి) చికిత్సాపరమైన సంస్థ యొక్క నిర్వహణను అప్పగించబడిన వ్యక్తి, ఈ చట్టము క్రింద శిక్షింపదగిన అపరాధమునకు నేర నిర్ణీతుడైనాడని,

ప్రాధికార సంస్థ సంతృప్తి చెందిన యెడల, ఈ చట్టము క్రింద జరిగిన రిజిస్ట్రీకరణను నోటీసులో పేర్కొనబడు కారణములపై ఎందుకు రద్దు చేయరాదో మూడు నెలల కాలావధి లోగా తెలియజేయవలసినదిగా కోరుచూ చికిత్సాపరమైన సంస్థకు అది నోటీసును జారీచేయ వచ్చును.

(2) చికిత్సాపరమైన సంస్థకు యుక్తమైన అవకాశమును ఇచ్చిన మీదట, ఈ చట్టము యొక్క ఏవేని నిబంధనలు లేక దాని క్రింద చేయబడిన నియమముల ఉల్లంఘన జరిగినదని ప్రాధికార సంస్థ సంతృప్తి చెందిన యెడల అది, అట్టి చికిత్సాపరమైన సంస్థపై తీసుకొనదలచిన ఏదేని ఇతర చర్యకు భంగము కలుగకుండా, ఉత్తర్వు ద్వారా రిజిస్ట్రేషనును రద్దుపరచవచ్చును.

(3) ఉప-పరిచ్ఛేదము (2) క్రింద చేయబడిన ప్రతి ఉత్తర్వు నుండి -

(ఎ) అట్టి ఉత్తర్వుపై ఎటువంటి అపీలు చేయబడనప్పుడు అట్టి అపీలు చేయుటకై విహితపరచిన కాలావధి ముగిసిన వెంటనే; మరియు

(బి) అట్టి అపీలు చేయబడి, మరియు దానిని కొట్టివేయబడినపుడు అట్టి కొట్టివేత ఉత్తర్వు తేదీ నుండి,

అమలులోనికి వచ్చును:

అయితే, ప్రాధికార సంస్థ రోగుల ఆరోగ్యమునకు మరియు సంరక్షణకు ఆసన్నమైన అపాయమున్నచో, రిజిస్ట్రీకరణ రద్దుకైన కారణములను వ్రాతమూలకముగా నమోదు చేసిన తరువాత వెంటనే చికిత్సాపరమైన సంస్థను కొనసాగించుట నుండి నిరోధించవచ్చును.

రిజిస్ట్రీకృత చికిత్సాపరమైన సంస్థల తనిఖీ.

33.(1) ప్రాధికార సంస్థ లేదా దానిచే ప్రాధికారమీయబడిన అధికారి, ఏదేని రిజిస్ట్రీకృత చికిత్సాపరమైన సంస్థకు చెందిన భవనముల, ప్రయోగశాలలను మరియు యంత్ర పరికరములను మరియు వైద్య చికిత్ససంస్థ నిర్వహించిన లేక చేసిన పనిని చేయుటకు లేదా ప్రాధికార సంస్థ తాను ఆదేశించునట్టి బహుళ సభ్యుల తనిఖీ బృందముచే పరిశీలన జరుపుటకు మరియు చికిత్సాపరమైన సంస్థతో సంబంధమున్న ఏదేని ఇతర విషయమునకు సంబంధించి పరిశీలన జరుపుటకు హక్కుకలిగియుండును మరియు ఆ సంస్థ అక్కడ ప్రాతినిధ్యము వహించుటకు అర్హత కలిగిఉండును.

(2) ప్రాధికార సంస్థ అట్టి తనిఖీ లేక పరిశీలన ఫలితములను పురస్కరించుకొని దాని యొక్క అభిప్రాయములను చికిత్సాపరమైన సంస్థకు తెలియజేయవలెను మరియు దానిపై చికిత్సాపరమైన సంస్థ యొక్క అభిప్రాయమును పొందిన మీదట తాను తీసుకొన దలచిన చర్యను గురించి ఆ సంస్థకు సలహానీయవచ్చును.

(3) చికిత్సాపరమైన సంస్థ అట్టి తనిఖీ లేక పరిశీలన ప్రభావము వలన తీసుకొనుటకు ప్రతిపాదించిన లేక తీసుకొనిన చర్య ఏదేని ఉన్నచో దానిని ప్రాధికార సంస్థకు నివేదించ వలెను మరియు అట్టి నివేదికను ప్రాధికార సంస్థ ఆదేశించునట్టి సమయములోగా సమర్పించవలెను.

(4) చికిత్సాపరమైన సంస్థ సరియైన సమయము లోపుగా ప్రాధికార సంస్థ సంతృప్తి మేరకు చర్య తీసుకొననపుడు, అది, వైద్య చికిత్స సంస్థచే సమర్పించబడిన ఏదేని సంజాయిషీ లేదా నివేదికను పర్యాలోచించిన మీదట, ప్రాధికార సంస్థ ఆదేశములో సూచించ బడినట్టి సమయములోగా తాను సబబని భావించునట్టి ఆదేశములను జారీచేయవచ్చును మరియు చికిత్సా పరమైన సంస్థ అట్టి ఆదేశములను పాటించవలెను.

ప్రవేశించుటకు అధికారము.

34. రిజిస్ట్రీకరణ లేకుండా ఎవరైనా ఒక చికిత్సాపరమైన సంస్థను నిర్వహించు చున్నారని అనుమానించుటకు ఏదేని కారణమున్నచో, ప్రాధికార సంస్థ లేక దానిచే ప్రాధికారమొసగబడిన అధికారి, విహితపరచబడిన రీతిలో, ఏదేని యుక్తమైన సమయములో ప్రవేశించి మరియు సోదాను చేయవచ్చును మరియు చికిత్సాపరమైన సంస్థ తనిఖీ మరియు పరిశీలనకై యుక్తమైన సదుపాయములను కల్పించవలెను మరియు అక్కడ నివేదించుకొను టకు అర్హత కలిగియుండును:

అయితే, అట్లు చేయుటకైన అతని ఉద్దేశ్యమును గురించి నోటీసు ఇవ్వకుండా, అట్టి ఏ వ్యక్తియు చికిత్సాపరమైన సంస్థలోనికి ప్రవేశించరాదు.

రాజ్య ప్రభుత్వముచే ఫీజు విధింపు.

35. రాజ్య ప్రభుత్వము, వివిధ శ్రేణులకు చెందిన చికిత్సాపరమైన సంస్థలకు, విహితపరచబడునట్టి ఫీజును వసూలు చేయవచ్చును.

అపీలు.

36.(1) రిజిస్ట్రీకరణ ధృవపత్రము యొక్క మంజూరు లేక నవీకరణను నిరాకరిం చుచూ లేక రిజిస్ట్రీకరణ ధ్రువపత్రమును ప్రతిసంహరించుచూ రిజిస్ట్రీకరణ ప్రాధికార సంస్థచే జారీచేయబడిన ఉత్తర్వుచే వ్యధితుడైన ఎవరేని వ్యక్తి, విహితపరచబడునట్టి కాలావధిలో మరియు అట్టి రీతిలో రాజ్య పరిషత్తుకి అపీలు చేయవచ్చును:

అయితే, గడువు లోపుగా అపీలు వేయుట నుండి అపీలుదారు నివారింపబడుటకు తగిన కారణము కలదని రాజ్య పరిషత్తు సంతృప్తి చెందిన యెడల, విహితపరచబడిన కాలావధి ముగిసిన తరువాత కూడ అది అపీలును స్వీకరించవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రతి అపీలు విహితపరచబడినట్టి ప్రరూపములో చేయబడవలెను మరియు అట్టి ఫీజుతోపాటు కూడియుండవలెను.

## అధ్యాయము -V
## చికిత్సాపరమైన సంస్థల రిజిస్టరు

చికిత్సాపరమైన సంస్థల రిజిస్టరు.

37.(1) ప్రాధికార సంస్థ, తనచే రిజిస్ట్రీకరణ చేయబడిన చికిత్సాపరమైన సంస్థల యొక్క రిజిస్టరును అది స్థాపించబడినప్పటి నుండి రెండు సంవత్సరముల కాలావధి లోపుగా డిజిటల్ రూపములో సంకలనము చేసి, ప్రచురించి మరియు నిర్వహించవలెను మరియు అట్లు జారీచేయబడిన ధ్రువపత్రము యొక్క వివరములను రాజ్య ప్రభుత్వముచే విహితపరచబడునట్టి ప్రరూపము మరియు రీతిలో నిర్వహించబడు రిజిస్టరులో నమోదు చేయవలెను.

(2) తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనము క్రింద చికిత్సా పరమైన సంస్థల రిజిస్ట్రీకరణ కొరకు ఏర్పాటుచేయబడిన ఏదేని ఇతర ప్రాధికార సంస్థతో సహా ప్రతియొక్క ప్రాధికార సంస్థ, రాజ్యములోని రిజిస్ట్రీకరణ ప్రాధికార సంస్థచే నిర్వహించ బడు రిజిస్టర్లతో తరచుగా రాజ్య రిజిస్టరును ఆధునీకరించబడునట్లుగా చూచుటకై, విహిత పరచబడునట్టి రీతిలో చికిత్సాపరమైన సంస్థల యొక్క రిజిస్టరు చేయబడిన ప్రతి నమోదు యొక్క ప్రతిని డిజిటల్ రూపములో చికిత్సాపరమైన సంస్థల రాజ్యపరిషత్తుకి అందజేయ వలెను.

చికిత్సాపరమైన సంస్థల రాజ్య రిజిస్టరు యొక్క నిర్వహణ.

38.(1) ప్రతియొక రాజ్య ప్రభుత్వము, రాజ్యములోని వైద్య చికిత్స సంస్థలకు సంబంధించి, కేంద్ర ప్రభుత్వముచే విహితపరచబడునట్టి ప్రరూపము మరియు అట్టి వివరములతో కూడినటువంటి చికిత్సాపరమైన సంస్థల రాజ్య రిజిస్టరుగా పేర్కొనబడు రిజిస్టరునొకదానిని డిజిటలు రూపములో నిర్వహించవలెను.

(2) ప్రతియొక రాజ్య ప్రభుత్వము, వైద్య చికిత్స సంస్థల రాజ్య రిజిస్టరు యొక్క ప్రతిని డిజిటలు రూపమున కేంద్ర ప్రభుత్వమునకు అందజేయవలెను మరియు ప్రత్యేక మాసమునకు అట్టి రిజిస్టరులో చేయబడిన చేర్పులు మరియు ఇతర సవరణలను వెంటనే వచ్చు మాసపు 15వ దినములోగా కేంద్ర ప్రభుత్వమునకు తెలియపరచవలెను.

చికిత్సాపరమైన సంస్థల జాతీయ రిజిస్టరు యొక్క నిర్వహణ.

39. రాజ్య ప్రభుత్వములచే నిర్వహించబడిన చికిత్సాపరమైన సంస్థల రాజ్య రిజిస్టరుతో సంలీనమగు చికిత్సాపరమైన సంస్థల జాతీయ రిజిస్టరుగా పిలువబడు అఖిల భారత రిజిస్టరును డిజిటలు రూపములో కేంద్ర ప్రభుత్వము నిర్వహించవలెను, మరియు దానిని డిజిటలు ప్రరూపములో ప్రచురింపజేయవలెను.

## అధ్యాయము - VI

## శాస్తులు.

శాస్తి.

40. ఈ చట్టము యొక్క ఏదేని నిబంధనను ఉల్లంఘించు వారెవరైనను, వేరెక్కడైనను ఎటువంటి శాస్తిని నిబంధించనిచో, మొదటి అపరాధమునకు పదివేల రూపాయల వరకు విస్తరించగల జరిమానాతోను, ఏదేని రెండవ అపరాధమునకు యాబది వేల రూపాయల వరకు విస్తరించగల జరిమానాతోను మరియు తదుపరి అపరాధమునకు ఐదు లక్షల రూపాయల వరకు విస్తరించగల జరిమానాతోను శిక్షింపబడదగియుండును.

రిజిస్ట్రీకరణ చేయించనందుకు ద్రవ్య సంబంధ శాస్తి.

41.(1) రిజిస్ట్రీకరణ లేకుండానే చికిత్సాపరమైన సంస్థను నడుపుచున్న వారెవరైనను, మొదటి ఉల్లంఘనకు యాబది వేల రూపాయల వరకు విస్తరించగల ద్రవ్య సంబంధ శాస్తికిని రెండవ ఉల్లంఘనకు రెండు లక్షల రూపాయల వరకు విస్తరించగల ద్రవ్య సంబంధ శాస్తికిని మరియు ఏదేని తదుపరి ఉల్లంఘనకు ఐదు లక్షల రూపాయల వరకు విస్తరించగల ద్రవ్య సంబంధ శాస్తికిని గురిఅగుదురు.

(2) ఈ చట్టము క్రింద రిజిస్ట్రీకృతము కానట్టి చికిత్సాపరమైన సంస్థలో తెలిసి యుండియు పనిచేయు వారెవరైనను, ఇరువది ఐదు వేల రూపాయల వరకు విస్తరించగల ద్రవ్య సంబంధ శాస్తికి గురి అగుదురు.

(3) ఉప-పరిచ్ఛేదము (1) మరియు (2)ల క్రింద న్యాయ నిర్ణయము చేయుట కొరకు ప్రాధికార సంస్థ, ఏదేని ద్రవ్య సంబంధ శాస్తిని విధించు నిమిత్తం ఎవరేని సంబంధిత వ్యక్తికి ఆకర్ణించుకొనుటకు యుక్తమైన అవకాశము నిచ్చిన తరువాత విహితపరచ బడిన రీతిలో ప్రాధికార సంస్థ పరిశీలనను జరుపవలెను.

(4) ప్రాధికార సంస్థ పరిశీలన జరుపుతున్నపుడు, ప్రాధికార సంస్థ అభిప్రాయములో పరిశీలన విషయమునకు ఉపయోగపడగల లేదా సుసంగతమైన సాక్ష్యమును ఇచ్చుటకు లేదా ఏదేని దస్తావేజును దాఖలుపరచుటకు కేసు వాస్తవములను మరియు పరిస్థితులను తెలిసిన ఎవరేని వ్యక్తిని సమను చేసి హాజరగునట్లు చేయుటకు అధికారము కలిగి ఉండును, మరియు అట్టి పరిశీలన మీదట ఉప-పరిచ్ఛేదము (1) మరియు (2)లలో నిర్దిష్టపరచిన నిబంధనలను పాటించుటలో ఆ వ్యక్తి విఫలుడైనాడని అది సంతృప్తి పడిన యెడల, అది ఉత్తర్వు చేసిన ముప్పది రోజుల లోపల 42వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (8)లో నిర్దేశించబడిన ఖాతాలో జమచేయవలసిందిగా ఆ ఉప-పరిచ్ఛేదములలో నిర్దిష్టపరచిన ద్రవ్య సంబంధమైన శాస్తిని అది ఉత్తర్వు ద్వారా విధించవచ్చును.

(5) ద్రవ్య సంబంధ శాస్తి యొక్క మొత్తమును నిర్ధారించునపుడు, ప్రాధికార సంస్థ, చికిత్సాపరమైన సంస్థ యొక్క శ్రేణి, పరిమాణము, రకమును మరియు ఆ సంస్థ ఉన్నటువంటి స్థానిక ప్రాంత పరిస్థితులను దృష్టియందుంచుకొనవలెను.

(6) ప్రాధికార సంస్థ యొక్క నిర్ణయముచే వ్యధితుడైన ఎవరేని వ్యక్తి, సదరు నిర్ణయపు తేదీ నుండి మూడు మాసముల కాలావధి లోపుగా రాజ్య పరిషత్తుకి అపీలు చేయ వచ్చును.

(7) ఉప-పరిచ్ఛేదము (6)లో నిర్దేశించిన అపీలు చేయు రీతి విహితపరచబడు నట్టిదిగా ఉండవలెను.

ఆదేశముపట్ల అవిధేయత, సమాచారము యొక్క ఆటంకము మరియు తిరస్కరణ.

42.(1) ఈ చట్టము క్రింద ఆదేశమును ఇచ్చుటకు ప్రాధికారమొసగబడిన ఎవరేని వ్యక్తిచే లేక ప్రాధికార సంస్థచే శాసనపరంగా ఇవ్వబడిన ఏదేని అట్టి ఆదేశము పట్ల బుద్ధి పూర్వకముగా అవిధేయత చూపిన లేక ఈ చట్టము క్రింద ఏవేని కృత్యములు నిర్వర్తించుటకు అవసరమైన లేక ప్రాధికార మొసగబడినట్టి ఎవరేని వ్యక్తి లేక ప్రాధికార సంస్థకు ఆటంకము కలిగించిన వారెవరైననూ, అయిదు లక్షల రూపాయల వరకు విస్తరించగల ద్రవ్య సంబంధ శాస్తికి బాధ్యులై ఉందురు.

(2) ఏదేని సమాచారమును అందించుట ఈ చట్టముచే లేక దాని క్రింద అవసర మైనను అట్టి సమాచారమును బుద్ధిపూర్వకముగా నిలిపివేసిన లేక అది తప్పుడుదని తెలిసియు లేక అది నిజమైనదని తాను నమ్మకుండానే సమాచారమును అందించు వారెవరైనను, ఐదు లక్షల రూపాయల వరకు విస్తరించగల ద్రవ్య సంబంధ శాస్తికి బాధ్యులై ఉందురు.

(3) ఉప-పరిచ్ఛేదము (1) మరియు (2)ల క్రింద న్యాయ నిర్ణయము నిమిత్తము, ప్రాధికార సంస్థ, ఏదేని ద్రవ్య సంబంధ శాస్తిని విధించుట కొరకు ఎవరేని సంబంధిత వ్యక్తికి ఆకర్ణించుకొనుటకు యుక్తమైన అవకాశమును ఇచ్చిన తరువాత, విహితపరచబడిన రీతిలో పరిశీలనను జరుపవలెను.

(4) ప్రాధికార సంస్థ పరిశీలన జరుపునపుడు ప్రాధికార సంస్థ అభిప్రాయములో, పరిశీలన విషయమునకు ఉపయోగపడు లేక సుసంగతమైన సాక్ష్యమును ఇచ్చుట లేక ఏదేని దస్తావేజును దాఖలు చేయుటలో కేసు యొక్క వాస్తవ పరిస్థితులు తెలిసియున్న ఎవరేని వ్యక్తిని సమను చేయుటకు మరియు హాజరును అమలుపరచుటకు అధికారము కలిగియుండును మరియు అట్టి పరిశీలనపై ఉప-పరిచ్ఛేదము (1) మరియు (2)లలో నిర్దిష్ట పరచిన నిబంధనలను పాటించుటలో ఆ వ్యక్తి విఫలుడైనాడని సంతృప్తి చెందిన యెడల, ఉత్తర్వు తేదీ నుండి ముప్పది దినముల లోపుగా ఉప-పరిచ్ఛేదము (8)లో నిర్దేశించిన

ఖాతాకు ఆ ఉప-పరిచ్ఛేదములలో నిర్ధిష్టపరచిన ద్రవ్య సంబంధ శాస్తిని అది ఉత్తర్వు ద్వారా జమచేయవలసినదిగా విధించవచ్చును.

(5) ద్రవ్య సంబంధ శాస్తి యొక్క మొత్తమును నిర్ధారించునపుడు, ప్రాధికార సంస్థ, చికిత్సాపరమైన సంస్థ యొక్క శ్రేణి, పరిమాణము మరియు రకమును మరియు ఆ సంస్థ ఉన్నటువంటి స్థానిక ప్రాంత పరిస్థితులను దృష్టియందుంచుకొనవలెను.

(6) ప్రాధికార సంస్థ యొక్క నిర్ణయముచే వ్యధితుడైన ఎవరేని వ్యక్తి, సదరు నిర్ణయపు తేదీ నుండి మూడు మాసముల కాలావధి లోపుగా రాజ్యపరిషత్తుకి అపీలు చేయవచ్చును.

(7) ఉప-పరిచ్ఛేదము (6)లో నిర్దేశించిన అపీలు చేయు రీతి విహితపరచబడు నట్టిదిగా ఉండవలెను.

(8) పరిచ్ఛేదములు 41 మరియు 42ల క్రింద విధించిన ద్రవ్య సంబంధ శాస్తిని ఈ విషయములో రాజ్య ప్రభుత్వము ఉత్తర్వు ద్వారా నిర్ధిష్టపరచునట్టి ఖాతాకు జమచేయ వలెను.

స్వల్పమైన లోపాలకు శాస్తి.

43. ఎవరేని రోగి యొక్క ఆరోగ్యము మరియు సంరక్షణకు ఏదేని ఆసన్నమైన అపాయమును కలుగజేయని మరియు సరియైన సమయములో సరిదిద్దుకొనదగు లోపములకు దారితీయునట్లు, ఈ చట్టము క్రింద చేయబడిన ఏదేని నిబంధన లేక దాని క్రింద చేయబడిన ఏదేని నియమమును ఉల్లంఘించు వారెవరైనను పదివేల రూపాయలకు విస్తరించగల జరిమానాతో శిక్షింపబడదగియుందురు.

కంపెనీలచే ఉల్లంఘన.

44.(1) ఈ చట్టము యొక్క ఏవేని నిబంధనలు లేక వాటి క్రింద చేయబడిన నియమమును ఉల్లంఘించు వ్యక్తి ఒక కంపెనీ అయినయెడల, ఆ ఉల్లంఘన జరిగిన సమయములో ఆ కంపెనీ యొక్క వ్యాపార నిర్వహణ భారమును వహించియుండి, కంపెనీకి ఉత్తరదాయియై యుండిన ప్రతి వ్యక్తియు మరియు కంపెనీయు, ఆ దోషయుతమైన ఉల్లంఘనను చేసినట్లు భావించవలెను మరియు జరిమానాకు బాధ్యుడగును:

అయితే, ఎవరేని అట్టి వ్యక్తి తనకు తెలియకుండా ఆ ఉల్లంఘన జరిగినదనియు, అట్టి ఉల్లంఘనను నివారించుటకు తాను తగు జాగ్రత్తను వహించినట్లు రుజువు చేసినచో, ఈ ఉప-పరిచ్ఛేదములో నున్నదేదియు అతనిని ఎట్టి శిక్షకును బాధ్యుడిని చేయదు.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో ఏమి యున్నప్పటికినీ, ఈ చట్టము యొక్క ఏవేని నిబంధనలు లేక వాటి క్రింద చేయబడిన నియమముల ఉల్లంఘన ఒక కంపెనీ చేసియుండి, ఆ ఉల్లంఘన కంపెనీ యొక్క ఎవరేని డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి సమ్మతితో లేక మౌనానుకూలతతో జరిగినదని లేక అతని నిర్లక్ష్యము వలన జరిగినదని

రుజువైన యెడల, వారు ఆ దోషయుతమైన ఉల్లంఘనను చేసినట్లుగా భావింపబడవలెను మరియు జరిమానాకు బాధ్యుడగును.

విశదీకరణ:- ఈ పరిచ్ఛేదము నిమిత్తము,-

(ఎ) "కంపెనీ" అనగా ఏదేని నిగమనికాయము అని అర్థము, మరియు ఈ పద పరిధి యందు ఫర్మ్ లేక ఇతర వైయక్తిక అసోసియేషను చేరి ఉండును; మరియు

(బి) ఒక ఫర్మ్‌కు సంబంధించి "డైరెక్టరు" అనగా ఆ ఫర్మ్‌లోని ఒక భాగస్వామి అని అర్థము.

ప్రభుత్వ శాఖలచే అపరాధములు.

45.(1) ఈ చట్టము ప్రారంభమైన తరువాత ఆరు మాసముల కాలావధిలోపుగా ఏదేని ప్రభుత్వ శాఖచే ఈ చట్టము క్రింద అపరాధము చేయబడినపుడు, శాఖాధిపతి దోషయుతమైన ఆ అపరాధము చేసినట్లుగా భావింపబడవలెను మరియు అతనిపై చర్యలు జరుపబడి తదనుసారముగా శిక్షింపబడుటకు బాధ్యుడగును:

అయితే, శాఖాధిపతి తనకు తెలియకుండా ఆ అపరాధము జరిగినదని లేదా అట్టి అపరాధము జరుగకుండా నివారించుటకు తాను తగు జాగ్రత్త వహించినట్లు ఋజువు చేసినచో, ఈ పరిచ్ఛేదములోనున్నదేదియు అతనిని ఎట్టి శిక్షకును బాధ్యునిచేయదు.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో ఏమియున్నప్పటికినీ, ప్రభుత్వ శాఖచే ఈ చట్టము క్రింద అపరాధము చేయబడిన యెడల, ఆ అపరాధము శాఖాధిపతి కానట్టి ఎవరేని అధికారి యొక్క సమ్మతితో లేక మౌనానుకూలతతో లేక ఆరోపింపదగిన ఏదేని అతని నిర్లక్ష్యము వలన జరిగినదని ఋజువైన యెడల, అట్టి అధికారి కూడ దోషయుతమైన ఆ అపరాధము చేసినట్లుగా భావింపబడవలెను మరియు అతనిపై చర్యలు జరుపబడి తదనుసారముగా శిక్షింపబడుటకు బాధ్యుడగును.

జరిమానా వసూలు.

46. చికిత్సాపరమైన సంస్థల రాజ్య పరిషత్తు, జరిమానాను చెల్లించుటలో విఫలులైన వారెవరిపైనను, అట్టి వ్యక్తి నుండి బకాయి వున్న జరిమానాను నిర్దిష్టపరచుచూ, తనచే ప్రాధికారమొసగబడిన అధికారిచే సంతకము చేయబడిన ధ్రువపత్రమును తయారు చేసి దానిని అట్టి వ్యక్తి ఏదేని ఆస్తిని కలిగియున్న లేక నివసించు లేక తన వ్యాపారమును నిర్వహించు జిల్లా కలెక్టరుకు పంపవలెను మరియు అట్టి ధ్రువపత్రమును పొందిన మీదట సదరు జిల్లా కలెక్టరు, దానిలో నిర్దిష్టపరచబడిన మొత్తమును అది భూమి శిస్తు బకాయియైనట్లుగా అట్టి వ్యక్తి నుండి వసూలు చేయుటకు ఉపక్రమించవలెను.

## అధ్యాయము - VII

## వివిధములు.

సద్భావముతో తీసుకొనిన చర్యకు రక్షణ.

47.(1) ఈ చట్టము యొక్క నిబంధనలు లేక వాటి క్రింద చేయబడిన ఏవేని నియమముల ననుసరించి సద్భావముతో చేసిన లేక చేయుటకు ఉద్దేశించిన ఏ విషయంలోనైననూ ఏదేని ప్రాధికార సంస్థపైగాని లేక జాతీయ మండలి లేక రాజ్య పరిషత్తు సభ్యునిపైగాని లేక ఈ విషయములో ప్రాధికారమొసగబడిన ఎవరేని అధికారిపైగాని ఎట్టి దావా, అభియోగము లేక ఇతర శాసనిక ప్రొసీడింగులు ఉండవు.

(2) ఈ చట్టము యొక్క నిబంధనలు లేక వాటి క్రింద చేయబడిన ఏవేని నియమములననుసరించి, సద్భావముతో చేసిన లేక చేయుటకు ఉద్దేశించిన దేని వలననైనను కలిగిన లేక కలుగగల ఏదేని నష్టము లేక చెరుపునకు సంబంధించి రాజ్య ప్రభుత్వముపైగాని లేక కేంద్ర ప్రభుత్వముపైగాని, ఎట్టిదావా లేక ఇతర శాసన ప్రొసీడింగులు ఉండవు.

రిటర్నులు మున్నగు వాటిని సమర్పించుట.

48. ప్రతియొక చికిత్సాపరమైన సంస్థ, రాజ్య ప్రభుత్వముచే ఆయా సమయము లందు విహితపరచబడునట్టి రీతిలో అట్టి రిటర్నులను లేక గణాంకములను లేక ఇతర సమాచారమును, ఈ విషయములో విహితపరచబడునట్టి కాలావధిలోపుగా లేక పొడిగించ బడినట్టి కాలావధిలోపుగా ప్రాధికార సంస్థ లేక రాజ్య పరిషత్తు లేక జాతీయ మండలికి సమర్పించవలెను.

ఆదేశములు ఇచ్చుటకు అధికారము.

49. ఈ చట్టము యొక్క పూర్వగామి నిబంధనలకు భంగము కలుగకుండా, చికిత్సాపరమైన సంస్థలు సక్రమముగా పనిచేయుటకుగాను రిటర్నులను, గణాంకములను మరియు ఇతర సమాచారము యొక్క సమర్పణతో సహా ఆదేశములను ఇచ్చుటకు ప్రాధికార సంస్థకు అధికారముండును మరియు అట్టి ఆదేశములకు కట్టుబడి యుండవలెను.

ప్రాధికార సంస్థ ఉద్యోగులు మొదలగు వారు పబ్లిక్ సేవకులుగా ఉండుట. (1860లోని 45వది)

50. ప్రాధికార సంస్థ, జాతీయ మండలి మరియు రాజ్య పరిషత్తు యొక్క ప్రతి ఉద్యోగి ఈ చట్టము యొక్క ఏవేని నిబంధనలననుసరించి పనిచేయుచున్న లేక పని చేయుచున్నట్లు తాత్పర్యితమైనపుడు, భారత శిక్షా స్మృతి యొక్క 21వ పరిచ్ఛేదపు అర్థ పరిధిలో పబ్లిక్ సేవకులుగా భావించబడవలెను.

చిక్కులను తొలగించు అధికారము.

51.(1) ఈ చట్టపు నిబంధనలను అమలుపరచుటలో ఏదేని చిక్కు ఏర్పడినచో, కేంద్ర ప్రభుత్వము, అధికారిక రాజపత్రములో ప్రచురించబడిన ఉత్తర్వు ద్వారా, ఈ చట్టపు నిబంధనలకు అసంగతము కాకుండ చిక్కును తొలగించుటకు అవసరమని లేక ఉపయుక్తమని తలచునట్టి నిబంధనలు చేయవచ్చును:

అయితే, అట్టి ఏ ఉత్తర్వును ఈ చట్టము ప్రారంభమైన తేదీ నుండి రెండు సంవత్సరముల కాలావధి ముగిసిన తరువాత చేయరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేసిన ప్రతి ఉత్తర్వును, దానిని చేసిన తరువాత వీలయినంత వెంటనే, దానిని పార్లమెంటు యొక్క ప్రతి సదనము సమక్షమున ఉంచవలెను.

నియమములు చేయుటకు కేంద్ర ప్రభుత్వమునకు అధికారము.

52.(1) కేంద్ర ప్రభుత్వము, ఈ చట్టపు నిబంధనలన్నింటిని లేక ఏవేని కొన్నింటిని నెరవేర్చుటకు, అధిసూచన ద్వారా నియమములను చేయవచ్చును.

(2) ప్రత్యేకించియు మరియు పైన చెప్పిన అధికారము యొక్క వ్యాపకతకు భంగము కలుగకుండాను, అట్టి నియమములు ఈ క్రింది అన్నీ లేక ఏవేని విషయముల కొరకు నిబంధించవచ్చును, అవేవనగా:-

(ఎ) 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (5) క్రింద జాతీయ మండలి సభ్యుల భత్యములు;

(బి) 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (10) క్రింద కేంద్ర ప్రభుత్వముచే రాజ్య పరిషత్తు కార్యదర్శిగా అట్టి వ్యక్తి నియామకము;

(సి) 7వ పరిచ్ఛేదము క్రింద చికిత్సాపరమైన సంస్థల వర్గీకరణ మరియు ప్రమాణము లను నిర్ధారించుట;

(డి) 10వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (సి) క్రింద ప్రాధికార సంస్థ సభ్యుల అర్హత, నిబంధనలు మరియు షరతులు;

(ఇ) 10వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద చికిత్సాపరమైన సంస్థల తాత్కాలిక రిజిస్ట్రీకరణ నిమిత్తం ప్రాధికార సంస్థ యొక్క అధికారములను జిల్లా ఆరోగ్య అధికారి లేక ముఖ్య వైద్య అధికారిచే వినియోగించబడుటకైన ప్రక్రియ;

(ఎఫ్) 12వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (i) క్రింద సదుపాయములు మరియు సేవల యొక్క కనీస ప్రమాణములు;

(జి) 12వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (ii) క్రింద సిబ్బంది కనిష్ఠ సంఖ్య;

(హెచ్) 12వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (iii) క్రింద చికిత్సాపరమైన సంస్థలచే రికార్డుల నిర్వహణ మరియు నివేదిక;

(ఐ) 12వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (iv) క్రింద చికిత్సాపరమైన సంస్థల రిజిస్ట్రీకరణ మరియు కొనసాగించుటకైన ఇతర షరతులు;

(జె) 13వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద చికిత్సాపరమైన సంస్థల వర్గీకరణ;

(కె) 13వ పరిచ్ఛేదపు యొక్క ఉప-పరిచ్ఛేదము (2) క్రింద చికిత్సాపరమైన సంస్థల వర్గీకరణకైన వివిధ ప్రమాణములు;

(ఎల్) 28వ పరిచ్ఛేదము క్రింద శాశ్వత రిజిస్ట్రీకరణ కొరకు కనీస ప్రమాణములు;

(ఎమ్) 38వ పరిచ్ఛేదము క్రింద నిర్వహించబడు రిజిస్టరు ప్రరూపము మరియు రిజిస్టరులో ఉండవలసియున్న వివరములు.

నియమములను ఉంచుట.

53. ఈచట్టము క్రింద కేంద్ర ప్రభుత్వముచే చేయబడిన ప్రతి నియమమును, అది చేయబడిన తరువాత వీలైనంత త్వరలో, పార్లమెంటు అధివేశనములోనున్నచో దాని ప్రతియొక సదనము సమక్షమున మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు ఉంచవలెను. ఆ కాలావధి ఒకే అధివేశనములోగాని, రెండు లేక అంతకంటే ఎక్కువ అనుక్రమ అధివేశనములలోగాని చేరియుండవచ్చును. పైన తెలిపిన అధివేశనము లేక అనుక్రమ అధివేశనములకు అవ్యవహితానంతరము వచ్చు అధివేశనము ముగియుటకు ముందు, నియమములో ఏదేని మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినట్లయితే లేక నియమము చేయరాదని ఉభయ సదనములు అంగీకరించినట్లయితే, అటు తరువాత, నియమము అట్లు మార్పు చేసిన రూపములో మాత్రమే ప్రభావము కలిగియుండును లేక సందర్భానుసారము ప్రభావరహితమై యుండును. అయితే, అట్టి ఏదేని మార్పు లేక రద్దు ఆ నియమము క్రింద అంతకు పూర్వము చేసిన దేని శాసనమాన్యతకును భంగము కలిగించదు.

నియమములు చేయుటకు రాజ్య ప్రభుత్వమునకు అధికారము.

54.(1) రాజ్య ప్రభుత్వము, 52వ పరిచ్ఛేదపు పరిధిలోనికి రానటువంటి విషయములకు సంబంధించి వాటిని నెరవేర్చుటకు, అధిసూచన ద్వారా, నియమములు చేయవచ్చును.

(2) ప్రత్యేకించియు మరియు పైన చెప్పిన అధికారము యొక్క సాధారణ వ్యాపకతకు భంగము కలుగకుండాను, అట్టి నియమములు ఈ క్రింది అన్ని లేక ఏవేని విషయముల కొరకు నిబంధించవచ్చును, అవేవనగా:-

(ఎ) 14వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద రిజిస్ట్రీకరణ కొరకైన ప్రరూపము మరియు చెల్లించవలసిన ఫీజు;

(బి) 14వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద దరఖాస్తు ప్రరూపము మరియు వివరములు;

(సి) 15వ పరిచ్ఛేదము క్రింద తాత్కాలిక రిజిస్ట్రీకరణ ధ్రువపత్రములోని వివరములు మరియు సమాచారము;

(డి) 16వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద రిజిస్ట్రీకరణ కొరకు ప్రతిపాదించబడిన చికిత్సాపరమైన సంస్థల అన్ని వివరములను ప్రచురించు రీతి;

(ఇ) 19వ పరిచ్ఛేదము క్రింద ధ్రువపత్రపు నకలు ప్రతిని జారీ చేయుటకు చెల్లించవలసిన ఫీజు;

(ఎఫ్) 20వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద చికిత్సాపరమైన సంస్థచే ప్రాధికార సంస్థకు తెలియజేయవలసియున్న స్వామ్యము లేక నిర్వహణ మార్పు;

(జి) 21వ పరిచ్ఛేదము క్రింద రిజిస్ట్రీకరణ కాలావధి ముగిసిన చికిత్సాపరమైన సంస్థల పేర్లను ప్రాధికార సంస్థ ప్రచురించు రీతి;

(హెచ్) 22వ పరిచ్ఛేదము క్రింద తాత్కాలిక రిజిస్ట్రీకరణ కాలావధి ముగిసిన తరువాత నవీకరణ కొరకు విధించబడు హెచ్చించిన ఫీజు;

(ఐ) 24వ పరిచ్ఛేదము క్రింద దరఖాస్తు ప్రరూపము మరియు రాజ్య ప్రభుత్వముచే విధించవలసియున్న ఫీజు;

(జె) 25వ పరిచ్ఛేదము క్రింద కనీస ప్రమాణములను పాటించిన చికిత్సాపరమైన సంస్థలు సాక్ష్యమును సమర్పించు రీతి;

(కె) 26వ పరిచ్ఛేదము క్రింద అభ్యంతరములు దాఖలు చేయుటకు కనీస ప్రమాణములను పాటించిన చికిత్సాపరమైన సంస్థల యొక్క సమాచారమును ప్రదర్శించు రీతి;

(ఎల్) 29వ పరిచ్ఛేదములో నిర్ధిష్టపరచబడిన కాలావధి యొక్క ముగింపు;

(ఎమ్) 30వ పరిచ్ఛేదము క్రింద రిజిస్ట్రీకరణ ధ్రువపత్రము యొక్క ప్రరూపము మరియు వివరములు;

(ఎన్) 32వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (3)లోని ఖండము (ఎ) క్రింద అపీలు చేయదగు కాలావధి;

(ఓ) 34వ పరిచ్ఛేదము క్రింద చికిత్సాపరమైన సంస్థలో ప్రవేశము మరియు సోదా యొక్క రీతి;

(పి) 35వ పరిచ్ఛేదము క్రింద వివిధ శ్రేణులకు చెందిన చికిత్సాపరమైన సంస్థలకు రాజ్యప్రభుత్వముచే విధించబడు ఫీజు;

(క్యు) 36వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద రాజ్య పరిషత్తుకి అపీలు చేయుటకైన కాలావధి మరియు రీతి;

(ఆర్) 36వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద అపీలుకైన ప్రరూపము మరియు చెల్లించవలసిన ఫీజు;

(ఎస్) 37వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద రిజిస్టరును నిర్వహించుటకైన ప్రరూపము మరియు రీతి;

(టి) 37వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద చికిత్సాపరమైన సంస్థ రిజిస్టరులో చేయబడిన డిజిటల్ రూపములోని నమోదును రాజ్య పరిషత్తుకి అందించవలసిన ప్రరూపము;

(యు) 41వ పరిచ్ఛేదము మరియు 42వ పరిచ్ఛేదముల ఉప-పరిచ్ఛేదము (3) క్రింద ప్రాధికార సంస్థచే జరుపబడు పరిశీలన రీతి;

(వి) 41వ పరిచ్ఛేదము మరియు 42వ పరిచ్ఛేదముల ఉప-పరిచ్ఛేదము (7) క్రింద అపీలు చేయుటకైన రీతి;

(డబ్ల్యూ) 48వ పరిచ్ఛేదము క్రింద ప్రాధికార సంస్థ లేక రాజ్యపరిషత్తు లేక సందర్భాను సారముగా జాతీయ మండలికి సమాచారమును సమర్పించవలసిన కాలావధి మరియు రీతి;

(ఎక్స్) రాజ్య ప్రభుత్వముచే అవసరమైన లేక విహితపరచబడు ఏదేని ఇతర విషయము.

నియమములను ఉంచుట.

55. ఈ పరిచ్ఛేదము క్రింద రాజ్య ప్రభుత్వముచే చేయబడిన ప్రతి నియమమును, అది చేయబడిన తరువాత వీలయినంత త్వరలో, రాజ్య శాసనమండలి ఉభయ సదనములను కలిగియున్నపుడు దాని ప్రతి సదనము సమక్షమునను లేక అట్టి శాసనమండలి ఒకే సదనమును కలిగియున్నపుడు, ఆ సదనము సమక్షమునను ఉంచవలెను.

వ్యావృత్తులు.

56.(1) అనుసూచిలో నిర్దిష్టపరచబడిన శాసనములు వర్తించు రాజ్యములకు ఈ చట్టము యొక్క నిబంధనలు వర్తించవు:

అయితే, ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించిన శాసనములు వర్తించు రాజ్యములు, ఈ చట్టపు ప్రారంభానంతరము సంవిధానపు 252వ అనుచ్ఛేదపు ఖండము (1) క్రింద అట్టి రాజ్యములు ఈ చట్టమును అవలంబించినపుడు, అట్లు అవలంబించిన తదుపరి ఆ రాజ్యములో ఈ చట్టపు నిబంధనలు వర్తించును.

(2) కేంద్ర ప్రభుత్వము, ఎప్పుడైననూ అవసరమని భావించినపుడు, అధిసూచన ద్వారా అనుసూచిని సవరించవచ్చును.

## అనుసూచి

**[56వ పరిచ్ఛేదమును చూడుము.]**

1. ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు వైద్య సంరక్షణ సంస్థల (రిజిస్ట్రీకరణ మరియు క్రమబద్ధీకరణ చట్టము, 2002.
2. బొంబాయి నర్సింగ్ హోంల రిజిస్ట్రీకరణ చట్టము, 1949.
3. ఢిల్లీ నర్సింగ్ హోంల రిజిస్ట్రీకరణ చట్టము, 1953.
4. మధ్య ప్రదేశ్ ఉపచర్య గృహ మరియు రుజోపచార సంబద్ధ స్థాపము (రిజిస్ట్రీకరణ మరియు అనుజ్ఞాపన) అధినియమము, 1973.
5. మణిపూర్ గృహముల మరియు చికిత్సాలయముల రిజిస్ట్రీకరణ చట్టము, 1992.
6. నాగాలాండ్ ఆరోగ్య సంరక్షణ సంస్థల చట్టము, 1997.
7. ఒడిషా చికిత్సపరమైన సంస్థల (నియంత్రణ మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 1990.
8. పంజాబు రాజ్య నర్సింగ్ హోం రిజిస్ట్రీకరణ చట్టము, 1991.
9. పశ్చిమ బెంగాలు చికిత్సాపరమైన సంస్థల చట్టము, 1950.